మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# నేడే సీఎం బహిరంగ సభ....

- విద్యుత్ కాంతులతో ముస్తాబైన కలెక్టర్, ఎస్పీ సమీకృత కార్యాలయాలు
- భారీ హోర్డింగులతో ముస్తాబవుతున్న ప్రధాన రహదారులు
- అన్ని రంగులతో సింగారించుకున్న కొల్లాపూర్ చౌరస్తా...
- లక్షన్నర మంది లక్ష్యంగా బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు పూర్తి..
- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక దృష్టితో భారీ ఏర్పాట్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ చరిత్రలో నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కొల్లాపూర్ చౌరస్తాలోని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవన సముదాయం, జిల్లా పోలీస్ సమీకృత భవన సముదాయాలను ప్రారంభించనున్నారు. అదే విధంగా జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. తదనంతరం మార్కెట్ యార్డ్‌కు సమీపంలో వెలుమ సంఘం ఫంక్షన్‌హాల్ పక్కన భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీ యంత్రాలతో 5 రో జుల పాటు సభ ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. 1,50లక్షల మంది సభకు హాజరయ్యే విధంగా సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశాలు ఉండటంతో వాహనాలకు పార్కింగ్, ఇతర వసతులను ఘనంగా కల్పిస్తున్నారు. వేదిక వద్ద ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. భారీ హోర్డింగ్‌లతో కొల్లాపూర్ రహదారితో పాటు అచ్చంపేట రహదారి, నాగర్‌కర్నూల్ పట్టణానికి వెళ్లే రహదారులకు ఇరువైపులా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఫోటోలతో కూడిన భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. దీంతో పాటు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధిని తెలిపే విధంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌లతో కూడిన హోర్డింగ్‌లను ఆకట్టు కునే విధంగా ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన సౌలభ్యం కోసం సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనం,పోలీస్ సమీకృత కలెక్టర్ కార్యాలయం భవనాన్ని, ట్యాంక్ బండ్‌తో పాటు అగ్రికల్చర్ పాలిటెక్నిక్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల వంటి భారీ అభివృద్ధి పథకాలను అందించినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదాలు తెలుప దానికి ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌కు మరిన్ని వరాల జల్లులు అందిస్తారనే ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తు న్నారు. ఇప్పటి వరకే ఇచ్చిన అభివృద్ధిని చూసిన ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు తరలివచ్చి కృతజ్ఞతా భావాన్ని చాటుకోవాలనే ఆశతో ఉన్నారు.



ప్రారంభోత్సవానికి ముస్తాబైన జిల్లా కలెక్టర్ కార్యాలయం



ప్రారంభోత్సవానికి ముస్తాబైన ఎస్పీ కార్యాలయం




ప్రారంభోత్సవానికి ముస్తాబైన మెడికల్ కళాశాల

### అభివృద్ధిని ఆశీర్వదించడానికి భారీగా తరలిరావాలి...

**-ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



**నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలను అందించిన మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపడానికి భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలను కోరారు. 1.50లక్షల మందితో బహిరంగ సభకు సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ ప్రజలు ఆశించని అభివృద్ధిని అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ధన్యవాదాలు తెలుపడానికి స్వచ్ఛందంగా రావాలని అన్ని వర్గాల ప్రజలను ఆయన కోరారు.**

# నాడు చిమ్మ చీకట్లు.. నేడు నిరంతర వెలుగులు..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్05 ప్రభాతవార్త :** గ్రామాలకు సాగునీరు, విద్యుత్ ఇచ్చినట్లయితే గ్రామాలు బతికిపోతాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్‌ను మంత్రి ప్రారంభించారు. అంతేకాక అక్కడే నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటాయని, అందువల్ల రైతులకు నీళ్లు, విద్యుత్ ఇస్తే బ్రతికి పోతారని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు ఏ విధంగా మేలు చేయాలో ఆలోచించలేదని, అంతేకాక చెక్ డ్యాములు, చెరువులు, కాలువలు ఎలా నింపాలో చర్యలు తీసుకోలేదని,బోర్లు పడక, నీళ్లలేక, విద్యుత్ లేక ఉన్న పొలాన్ని అమ్ముకొని రైతులు వలస వెళ్లి బీడు భూములు, అప్పులతో అల్లాడిపోయారని, అలాంటిది రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రశేఖర్‌రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద కరివెన వంటి రిజర్వాయర్లను తీసుకురావడమే గాక, 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. గత ప్రభుత్వాలు నీళ్లు, విద్యుత్ ఇచ్చి ఉంటే రైతులు వలస వెళ్లేవారు కాదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలు గొప్పగా ఉన్నాయని, రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, విద్యుత్ తలసరి వినియోగం రాష్ట్రంగా బాగా పెరిగిందని తెలిపారు. విద్యుత్, సాగునీటితో పరిశ్ర మలు వస్తున్నాయని, ఇతర రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, తెలంగాణ బ్రతుకు దెరువు కల్పించిందని, అందరికి అన్నం పెట్టిందని తెలిపారు.గతంలో విద్యుత్ ఉద్యోగులు గ్రామలకు వెళ్లాలంటే భయపడేవారని, జీతాలు సైతం తక్కువగా ఉండేవని ఇప్పుడు వారికి అత్యంత అధిక జీతాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. భూత్పూర్‌కు సపరేట్ ఫీడర్ ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తామని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉచితంగా స్థలాన్ని ఇచ్చిన నారాయణ కుమారుడికి నెలాఖరులోగా ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం ఇవ్వాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన 9 ఏళ్లలో ఎంతో ప్రగతి సాధించిందని, తెలంగాణ వస్తే చీకటి వస్తుందని గత ముఖ్యమంత్రులు ఎద్దేవా చేశారని, అలాంటిది తెలంగాణ వచ్చిన తర్వాత 24గంటలు ఉచిత్ ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు నాలుగు టీఎంసిలతో సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు కేవలం మూడు నిర్మిస్తే తమ ప్రభుత్వం 19 టీఎంసిల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లను ఆరు రిజర్వాయర్లను నిర్మించిందని తెలిపారు. కళ్యాణలక్ష్మి కింద వెల్కిచర్లలో 165 మందికి ఇవ్వడం జరిగిందని, 12వేల మందికి నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి ఇచ్చామని, 65 వేల మందికి రైతుబంధు కింద 9 వేల కోట్లు ఇచ్చామని, 47 వేల మందికి నియోజకవర్గంలో పింఛన్లు ఇస్తునానమని, 2014 వరకు కేవలం 20 సబ్ స్టేషన్‌లు ఉంటే తెలంగాణ వచ్చిన తర్వాత గత తొమ్మిదేళ్లలో 16 సబ్ స్టేషన్‌లను చేపట్టడం జరిగిందని, కేవలం విద్యుత్‌పైనే 298 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టామని వెల్లడించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత విద్యుత్ సబ్‌స్టేషన్ల సంఖ్య పెరిగిందని, తలసరి విద్యుత్ వినియోగం సైతం పెరిగిందని, 2014కు ముందు విద్యుత్‌కు ఎన్నో సమస్యలు ఉండేవో ఇప్పుడు అవన్నీ తీరిపోయాయని తెలిపారు. అనంతరం సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చిన దాతలు గోసుల వెంకటమ్మ, నారాయణ దంపతులను మంత్రి,ఎమ్మెల్యే అధికారులు అభినందించి పూలమాలతో సన్మానించారు.జిల్లా మత్స్యకారులసంఘం అధ్యక్షులు సత్యనారాయణ,భూత్పూర్ ఎంపిపి శేఖర్‌రెడ్డి,విద్యుత్ డిఈ చంద్రమౌళి, సర్పంచ్ పద్మజ మాట్లాడారు. ట్రాన్స్‌కో ఎస్ఈ మూర్తి,డిఆర్‌డిఓ యాదయ్య,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, తహసిల్దార్ చెన్నకిష్టన్న, ఎంపిడిఓ మున్ని, మున్సిపల్ ఛైర్మన్ బసవరాజుగౌడ్, పిఎసిఎస్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్,జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



స్థల దాతలను గోసుల వెంకటమ్మ, నారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# తెలంగాణ విద్యుత్ విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్



ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,జూన్ 05 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద వేడుకల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవాల్లో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరితలు హాజరయ్యారు. విద్యుత్ శాఖలోని ఉత్తమ ఉద్యోగస్తులను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ ఛైర్మన్ మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడతూ రాష్ట్రావిర్భావం నుండి గద్వాల నియోజకవర్గంలో నిరంతర విద్యుత్ కోసం దాదాపు 284.31 రూపాయల కోట్ల వ్యయంతో విద్యుత్ సరఫరా అభివృద్ధి జరిగింది. గతంలో ఉన్న 33/11 (18) కెవి సబ్‌స్టేషన్లు సంఖ్య ప్రస్తుతం (23)కు పెరగడం జరిగింది. ఇందుకుగాను అయిన వ్యయ 17 కోట్ల 87 లక్షల రూపాయలు, మునుపు ఉన్న (31) పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు (2,826) డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్య ప్రస్తుతం (57) పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు (6,978) డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్‌గా పెరగడం జరిగింది అభివృద్ధికి అయిన వ్యయం 46 కోట్ల 2 లక్షల రూపాయలు, గద్వాల నియోజకవర్గంలో నూతన సబ్ స్టేషన్లు, వేలాదిగా కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య రాకుండా నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపూట రైతు పొలాలకు వెళ్లే అవసరం లేకుండా చేశామని, గతంలో ఎందరో రైతులు పాములు కరిచి విద్యుత్ షాక్‌లకు గురై మరణించారని, ఇపుడు ఆ సమస్య లేదని అన్నారు.నిరంతర విద్యుత్‌తో రైతులకే కాకుండా – మిగతా2లో..

### విద్యుత్ కోతలను అధిగమించి వ్యవసాయాన్ని సుభిక్షం చేసిన తెలంగాణ ప్రభుత్వం

- రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ సంస్థల ఏర్పాటుకు రూ.97321 ఖర్చు చేశాం

- నాణ్యమైన విద్యుత్ ఏర్పాటుతో పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జూన్5,ప్రభాతవార్త:** విద్యుత్ కోతల నుండి నిరంతర విద్యుత్ అందించి వ్యవసాయ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్తోకలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తు ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలుస్తున్నదని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు వినియోగదారులు అనేక సమస్యలు ఎదుర్కొనే వారని, ప్రస్తుతం నిరంతరం విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్ ఉత్పత్తి సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి ప్రభుత్వం రూ.97,321 కోట్లు ఖర్చు చేసిందని ఆయన అన్నారు. గృహ వాణిజ్య పరిశ్రమల రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని ఆయన సూచించారు. రాష్ట్రం ఏర్పడక ముందు 2700 మెగావాట్ల విద్యుత్ లోటు ఉండేదని , ప్రస్తుతం 18,567 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం ఉన్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 8.46 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. 27.49 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణరాష్ట్రమని,ఈసందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన కొనియాడారు.గృహ, వ్యవసాయ రంగాలకు సబ్సిడీ నిమిత్తం ప్రభుత్వం రూ.50,000 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు ఆయన తెలిపారు. 2014 సం.లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1196 యూనిట్లు, ఈ రోజు రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2140యూనిట్లకు చేరిందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ మాట్లాడుతూ...ప్రభుత్వం గృహ , వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా అందిస్తున్నారు. వనపర్తిలో 24 – మిగతా2లో..



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



రాష్ట్ర విద్యుత్ శాఖ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తో నేరవేరని తెలంగాణ అకాంక్ష..!

- పడగ నీడలో భయం....
- పిడికిలి బిగించి తిరుగుబాటుకు సిద్ధం...
- 10 ఏళ్లలో ఒక్క కరెంట్ పరిశ్రమనైనా ప్రారంభించారా.?
- పిల్ల కాల్వ తీయలేని అసమర్థ పాలన...
- కేసీఆర్‌కు మూడు చెరువులు నీళ్లు తాపిస్తాం...
- సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క....



సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క....

**అచ్చంపేట, జూన్ 05 ప్రభాతవార్త:**త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రజలు కలలు కన్న అకాంక్షను తెలంగాణ ప్రభుత్వం కాటిలో కలిపి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని, ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా నిరుద్యోగ యువకుల జీవితాలతో ఆడుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న 4 నెలల్లో మూడు చెరువుల నీరు తాపించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో తొక్కిస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క్ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలుపాలంటూ కేసీఆర్ మాట్లాడిన మాటలు హస్యస్పదంగా ఉన్నాయని, 10ఏళ్లలో రాష్ట్రాన్ని దొచుకొని తిన్నందుకే ఓటమి భయంతో కేసీఆర్ మాటలకు అర్థం లేదన్నారు. అధికారం ఉందని విర్రవిగుతున్న కేసీఆర్‌కు 2023-24 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బంగాళఖాతంలో పడేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పోలీసులు లేకుండాప్రజలతో మమేకమై అదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు పాదయాత్ర చేస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ప్రభుత్వాలు మాట్లాడుతున్న మాటలను విని బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతారని నమ్మకం ఉందని ఆయన జోస్యం చెప్పారు. పోలీసుల పడగ నీడలో భయం భయంగా బ్రతికిన తెలంగాణ సమాజం ఇక అలా బ్రతకలేమని, పిడికిలి బిగించి తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని, నేను పోలీసులు లేకుండా ప్రజల మధ్య తిరిగినట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసులు లేకుండా, ముందస్తు అరెస్టులు చేయకుండా నేడు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా సభకు వచ్చి వెళ్తే అర్థమవుతుంది. ఎవరిని బంగాళఖాతంలో ప్రజలు తొక్కడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ పోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన ప్రాజెక్టుల ద్వారా కేసీఆర్ కరెంట్ ఇస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో ఒక్క విద్యుత్ పరిశ్రమనైనా ప్రారంభించారా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రొడక్షన్‌లో ప్రారంభం కాలేదని, భద్రాద్రి పవర్‌ప్లాంట్ ట్రయల్ రన్‌లో నడుస్తుందని, రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రా ప్రాంతంలో ఉత్పత్తి చేసే పరిశ్రమల నుంచి విద్యుత్ ఇవ్వాలని సోనియాగాంధీ చట్టంలో రాయించడం వల్లనే తెలంగాణలో కరెంట్ కోతలు లేవనే విషయాన్ని గుర్తించాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ వస్తే దళిత బంధు రాదని చెప్పడం కేసీఆర్ దిగజారుడు తనానికి నిదర్శనమని, గత బడ్జెట్‌లో 17700కోట్ల దళితబంధు కేటాయించి ఏడాది పూర్తైన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా చట్టసభను అవమానించింది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసింది మీరు కదా అని, రైతు బంధు అందించి గొప్పలు చెప్పుకోవడం సరైంది కాదని, రైతుబంధు పథకంతో సన్న, చిన్న కారు రైతులు అభివృద్ధి చెందుతున్నారని ప్రగల్భాలు పలకడం కాదని, వేల ఎకరాలు ఉన్న మీ బీఆర్ఎస్ నాయకులు కోట్లకు పడగలు ఎత్తుతున్నారే తప్ప సన్న,చిన్న కారు రైతులు ఎక్కడ అభివృద్ధి చెందారని ఆయన ప్రశ్నించారు. సబ్సిడీ విత్తనాలు, పాలీ హౌస్, స్ప్రింక్లర్లు, ఇరిగేషన్ ఇచ్చే సబ్సిడీల్లో కోతలు విధించి రైతులను దగా చేస్తున్నది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయలేని అసమర్థ ప్రభుత్వంగా మిగిలారని, కొనుగోలు చేసిన ధాన్యంలో క్వింటాల్‌కు 14 కిలోల తరుగు తీస్తూ రైతులను నిలువుగా మోసం చేసింది మీరు కదా ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు దగా పడిందే ఎక్కువ అని, మూడు ఎకరాల భూ పంపిణీ నేటికి అమలులోకి రాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను బలవంతంగా లాక్కున్నది మీరు కాదా అని ఆయన పేర్కొన్నారు. దళిత, గిరిజనుల భవిష్యత్తును కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో పునాది చేసిన విషయాన్ని మరిచిపోవద్దని ఆయన గుర్తు చేశారు. హరితహారం, రైతు వేదిక, బహుళ జాతీ కంపెనీలకు పేదల భూములను అప్పగించి రైతు నోట్లో మట్టి కొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 నెలల్లో కూర్చీ వేసుకొని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఏడేళ్లు గడిచిన పిల్ల కాల్వ కూడా తీయకుండా ఏ మొఖం పెట్టుకొని నాగర్‌కర్నూల్ సభకు వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 90శాతం పూర్తైన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పిల్ల కాల్వను తీసి సాగునీరు అందించలేని నిస్సాహాయ స్థితిలో తెలంగాణ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసి కొలువులు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాల్లో చీకటిని నింపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్..!

రైతులను, పోలీసులను మోసం చేసి సంబురాలా సిగ్గుచేటు

టీఆర్ఎస్ నేతల పదవులన్ని సోనియమ్మ బిక్షే

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 05 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిందని, నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పోలీసులను మోసం చేసి సంబరాలు నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10సంవత్సరాలు గడవకముందే దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం అవివేకమన్నారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ చేసిన మోసం,దగాను ప్రజలు మర్చిపోలేదన్నారు. బిఆర్ఎస్ దశాబ్ది ఉత్సవాల పేరిట చేస్తున్న ఉత్సవాలలో ప్రజలెవరు పాల్గొనకపోవడంతో బలవంతంగా ప్రజలను తరలించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ చేసింది చెప్పుకునేందుకు లేక మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్లు ఇవ్వరు, రైతుబంధు ఎత్తివేస్తారు, ఉచిత కరెంటు ఉండదంటూ మొన్న స్థానిక మంత్రి శ్రీనివాస గౌడ్ చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ గతంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత, పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి అర్హులైన అందరికి పెన్షన్లు ఇచ్చినా ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. గతంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ సర్పంచ్ తీర్మాణంతో వారం రోజుల్లో పెన్షన్ వచ్చేదన్నారు. కాని నేడు బిఆర్ఎస్ పాలనను తూర్పారబట్టారు, కనీసం పెన్షన్లు, రేషన్ కార్డులు కూడా ఇప్పించుకునే స్థితిలో లేని మంత్రులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. హామీ ఇస్తే తుచ తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. గతంలో ప్రజలకు హామీలన్ని నెరవేర్చాం, రేపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని జిఎంఆర్ తెలిపారు. అదేవిధంగా ఇంట్లో అర్హులైన ఇద్దరికి కనీస పెన్షన్ 5 వేలు ఇస్తామన్నారు.రైతుబంధు సహాయం రైతులకు, కౌలు రైతులకు ఇరువురికి సంవత్సరానికి 15 వేల సాయం అందస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో తెలియజేశామన్నారు. ఇటీవల కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిన సంగతి టిఆర్ఎస్ నాయకులు గుర్తెరగాలని మంత్రులకు హితవు పలికారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీని తేలికగా తీసివేసిన బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు చూసి మతిభ్రమించి కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జిఎంఆర్ హెచ్చరించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధమైపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ మంత్రుల,ఎమ్మెల్యేల అక్రమాలపై – మిగతా2లో..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిఎంఆర్

## కృష్ణమ్మ నీళ్లతో రైతన్నల పాదాలను కడుగుతా...

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**అచ్చంపేట, జూన్ 05 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో బీడు భూములకు సాగునీటిని అందించి ఈ ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పరిచి కృష్ణమ్మ నీటితో రైతన్నల పాదాలను కడుగుతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. నల్లమల్ల ప్రాంతానికి సాగునీటిని అందించకుండా ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన తిప్పికొట్టి ఈ ప్రాంతానికి సాగునీటిని అందించడమే ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు. కుల వృత్తుల అభివృద్ధి కోసం రూ.1లక్ష అందించడం జరుగుతుందని, ఇండ్ల స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం క్రింద ఇంటిని మంజూరు చేసేందుకు ఈ నెల నుంచి ధరఖాస్తులు తీసుకోవడం ప్రారంభం చేస్తామని, నేడు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**అచ్చంపేట, జూన్ 05 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని బొమ్మనపల్లి, బాల్యాతాండ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ప్రాంతంలో రాచరిక నియంత పాలన కొనసాగుతుందని, పాలకులతో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరడమైందన్నారు. పార్టీలో చేరిన వారు పాండునాయక్, కిషన్‌నాయక్‌తో పాటు మరికొంత మంది ఉన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నర్సయ్యయాదవ్, సర్పంచ్ ధర్మనాయక్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వినోద్‌నాయక్, వార్డు సభ్యులు సీత్య, నాయకులు శ్రీరామ్, శ్రీను, కుమార్, రెడ్య, మంగ్లి, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పిలవకుండానే కంటి వెలుగు ప్రారంభోత్సవం



**మల్దకల్, జూన్05 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నాగర్‌దొడ్డి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎంపి టిసి సరోజమ్మకు సమాచారం ఇవ్వకుండానే ప్రారంభోత్సవం చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డా. వైద్య సిబ్బంది ఎంపిటిసి సభ్యులకు మార్కెట్ డైరెక్టర్ సవరన్నకు సమాచారం తెలుపకుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ముందుగానే సమాచారం తెలపాలి. అలా కాకుండా సోమవారం ఉదయం 9 గం.లకు ఎంపిటిసి సభ్యులకు ఫోన్‌చేసి కంటి వెలుగు ఉందని సమాచారం అందించారు. అంత తొందరగా ఎలా వస్తారని ఒకరోజ ముందుగానే సమాచారం తెలప కుండా వారి ఇష్టం వచ్చినట్లుగా సమాచారం ఇస్తే ఎలా అని ఎంపిటిసి సభ్యులు ప్రశ్నించారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ సవరన్న కూడా సమాచారం తెలుపలేదని ఆయన ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు విలువలు లేకుండా పోతున్నాయని, కంటి వెలుగుకు సంబం ధించిన కో ఆర్డినేటర్ చేస్తున్న అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. కేవలం గ్రామ సర్పంచ్‌తోనే కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన రామ్మోహన్

**గండీడ్, జూన్ 05 ప్రభాతవార్త :** గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామంలో బాపనిపల్లి గోవిందమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్‌రెడ్డి తాను అందుబాటులో లేనందువలన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి విజయలక్ష్మి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసిలు మన్నెపురెడ్డి, అనంతయ్య, కృష్ణారెడ్డి, సి.రవిందర్‌రెడ్డి, గున్న నారాయణ, చెన్నయ్య, కోటానాయక్, మహేందర్, ఎ.లక్ష్మయ్య, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడుకోవడం మనబాధ్యత

**మద్దూరు, జూన్ 05 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్దూరు మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 500ల మంది మహిళలు డప్పు, పర్యావరణ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మద్దూరు మండల మహిళా సమాఖ్య నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సర్పంచ్ అరుణ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి మనిషి కనీసం ఒక మొక్కను నాటాలని, ప్లాస్టిక్ వాడకూడదని ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్, బట్ట బ్యాగులను వాడాలని, మరుగుదొడ్లు అందరు వినియోగించాలని, బహిరంగ మల విసర్జన చేయరాదని, పరిసరాల పరిశుభ్రతపై నీటిని పొదుపుగా వాడుకోవాలని మాట్లాడడం జరిగింది. తరువాత రావులపల్లి రోడ్డువైపు నుండి ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకుని అక్కడ మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో మద్దూరు సర్పంచ్ అరుణమ్మ, ఎంపిడిఓ విజయలక్ష్మి, మండల మహిళా సమైక్య ప్రతినిధులు, అధ్యక్షురాలు అనిత, కోశాధికారి మమత, ఎపిఎం నారాయణ, సిసిలు గోపాల్, సత్యనారాయణ, సునిందర్, అంజిలప్ప, నర్సింలు, కార్యాలయ సిబ్బంది మొగులప్ప, పుష్ప, వివోఎలు, పురుషోత్తం, లక్ష్మణ్ నాయక్, రవి, శ్రీనివాస్, కనకప్ప, వెంకట్రాములు, శ్రీశైలం, రమాదేవి, శామమ్మ, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

## 9వ రోజుకు చేరిన షాపింగ్ కాంప్లెక్స్ లబ్దిదారుల నిరసనదీక్ష

**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ బాధిత లబ్దిదారులు చేస్తున్న నిరసనదీక్ష సోమవారం నాటికి 9వరోజుకి చేరింది. ఈ నిరసనదీక్షలను బాధిత లబ్దిదారులు గత నెల 28న ప్రారంభించారు. అయితే ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడంతో వారు మళ్ళీ నిరసనదీక్ష చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా బాధిత లబ్దిదారులు ప్రసంగించారు. 2019లో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోనున్న శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానానికి సంబందించిన స్థలంలో 54 షాపులు నిర్మిస్తామని 54 కుటుంబాల వారితో ఒక్కొక్కరితో దాదాపు రూ.4లక్షల చొప్పున డిడిలు తీసుకున్నారన్నారు. అయితే ఇంతవరకు దాదాపు 4 ఏళ్ళు గడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీని గురించి ఎవరు కూడ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు పట్టించుకొని వెంటనే మా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పెద్దఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ బాధిత లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రార్థనలు



**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** శాఖాపూర్‌లోని దాదెసాహెబ్ పీర్ల ఉర్సు సందర్భంగా దర్గాలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గాపై ఆయన పూలఛాదర్ కప్పారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ఓబిసిఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు, మైనార్టీసెల్ అధ్యక్షుడు షఫిఅహ్మద్, గోవుల బాలరాజ్, యంపీటీసీకృష్ణయ్య, కృష్ణయ్యయాదవ్, కురుమూర్తి, ప్రేమ్‌కుమార్, అంజన్‌కుమార్, అంజి, జాఫర్, ఖాదర్, పర్వతరాజు, గౌస్‌పాష పాల్గొన్నారు.

## వెండికడెం అందజేసిన సర్పంచ్

**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏరుకతాడు తెంపిన కుమ్మరి అంజనేయులుకు సర్పంచ్ కొండ విజయలక్ష్మీ వెండికడెం అందజేశారు. ప్రతి ఏడాది ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏరుకతాడు తెంపిన వారికి బహుమతిని అందజేస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఏరుకతాడు తెంపిన కుమ్మరి అంజనేయులుకు సర్పంచ్ కొండ విజయలక్ష్మీ వెండికడెం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, పరమటి మహేశ్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది... సోకు రాష్ట్రానిది...

**-అచ్చంపేట బీజేపీ నేత శ్రీకాంత్ భీమా...**



**అచ్చంపేట, జూన్05 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చేందుకు విడుదల చేసిన నిధులతో కేసీఆర్ కిట్, రైతు వేదికలు, అచ్చంపేట నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించి రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తుందని ప్రగల్బాలు పలకడమేమిటని అచ్చంపేట బీజేపీ నేత శ్రీకాంత్ భీమా ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం గ్రామాలాభివృద్ధికోసం విడుదల చేసిననిధులను రాష్ట్రప్రభుత్వం పక్కదారిపట్టించి గ్రామాల్లో సర్పంచ్‌లుచేసిన బిల్లులకు డబ్బులు సకాలంలో అందించకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ కిట్‌లో 50శాతం నిధులు కేంద్రానివైతే మొత్తం మేమే అందిస్తున్నామని రాష్ట్రప్రజల ఆరోగ్యబాగోగులు రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటుకరమని ఆయన ఆరోపించారు. అదే విధంగా వంగూరు మండలం ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త శివస్వామి తండ్రి మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఆకుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు వేముల నరేందర్‌రావు, సైదులు, మధుసూదనాచారి తదితరులు ఉన్నారు.

# నాడు కరెంట్ వస్తే వార్త.. నేడు కరెంట్ పోతే వార్త..!

**- స్వరాష్ట్రంలో నిరంతర వెలుగులు**

**- విద్యుత్ విజయోత్సవాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



విద్యుత్ ఆదాపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాకముందు పేపర్లలో నిత్యం కరెంట్ వార్తలే చూసేవాళ్లమని విద్యుత్ సమస్యలపై ప్రతి రోజూ కథనాలే వచ్చేవని, కానీ స్వరాష్ట్రంలో ప్రస్తుతం కరెంట్ పోతే వార్త వచ్చే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ దీక్షాదక్షత వల్లే విద్యుత్ సమస్యలు తొలిగాయన్నారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. 2014కు ముందు ఎండాకాలం వచ్చిందంటే ఉక్కపోతతో సామాన్య జనం అల్లాడిన రోజులకు గుర్తు చేశారు. విద్యుత్ సమస్యతో అనేక పరిశ్రమలు కునారిల్లాయని, వ్యవసాయం కూడా దండగా అనే పరిస్థితులు ఉండేవన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెల్వక పొలాల వద్దే పడిగాపులు కాసేవారని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలు సైతం మూతబడ్డాయని, శ్రామికులు బతుకు జీవుడా అంటూ వలస వేళ్ల వారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఉద్యమ నేత ముఖ్యమంత్రిగా ఉండడం ఆయన ముందుచూపు వల్లే నేడు కరెంట్ సమస్యలు లేకుండాపోయాయన్నారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే ఉందన్నారు. అంతకముందు విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో భాగంగా విద్యుత్ పొదుపు ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి ధూంధాం పాటలకు నృత్యం చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, శ్రీకాంత్, హఫీజ్, టైగర్ నర్సింహులు, జీనురాల సత్యం, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# విజయాలకు గుర్తుగా 22రోజుల పండుగ..

**- తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ - స్వర్ణకార సంఘం ప్రమాణస్వీకారోత్సవం**



స్వర్ణకార సంఘం కార్యవర్గ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్5, ప్రభాతవార్త :** పండుగ అంటే ఒకటి లేదా రెండు రోజులు జరుపుకొంటామని, కానీ తెలంగాణ విజయాలకు గుర్తుగా దశాబ్ది ఉత్సవాలు 22రోజుల పాటు గొప్పగా పండుగ చేసుకుంటున్నామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి డా.వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో మన విద్యుత్ ఉద్యోగులు ఎంతో కష్టపడి కరెంట్ ఇబ్బందులు తొలగించారన్నారు. రాష్ట్రం ఏర్పడిన రెండేండ్లలోనే కరెంట్ సమస్యలన్నీ అధిగమించామన్నారు. విద్యుత్ విజయానికి గుర్తుగా ఆ శాఖ ఉద్యోగులకు మిగతా శాఖలో పోలిస్తే అత్యధిక వేతనం అందిస్తున్నామని, ఒక ఐఏఎస్ అధికారి కంటే సీనియర్ లైన్‌మెన్‌కు అధిక వేతనం లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, కలెక్టర్ జి రవినాయక్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, ఎస్‌ఈ రామ్మూర్తి, 1104 విద్యుత్ యూనియన్ కార్యదర్శి సాయిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, ఏఈ షకీల్ పాల్గొన్నారు. **స్వర్ణకార సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం..** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్ట మునీశ్వర స్వామి దేవాలయంలో జిల్లా, పట్టణ స్వర్ణకార సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షుడుగా గుండుమాల్ చంద్రశేఖర్‌చారి, ప్రధాన కార్యదర్శిగా టంకర కృష్ణాచారి, పట్టణాధ్యక్షుడుగా కొండోజు రామాచారి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

# దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సరఫరాలో ముందున్నది..

**-సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో నిరంతరాయ విద్యుత్ వెలుగులు -ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 06 ప్రభాతవార్త:** మండు వేసవిలో కూడా అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నాగర్‌కర్నూల్ జిల్లా శాసనసభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక సాయి గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ శాఖ ప్రగతిపై ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ శాంతకుమారిలతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో విద్యుత్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 9 సంవత్సరాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిపై 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పయణిస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు నిరంతరం విద్యుత్ అందుతుందన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, కుల వృత్తుల వారికి విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సరఫరాలో ముందుందని, విద్యుత్ కనెక్షన్లు రెండింతలు పెరిగాయని, దీంతో విద్యుత్ డిమాండ్లు పెరిగిందనా న్నారు. తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్య కోతల నుంచి నిరంతర వెలుగుల ప్రస్థానానికి చేరుకుంది. రాష్ట్రం ఏర్పడిన నాడు ఆవరించి ఉన్న చిమ్మచీకట్లు చీల్చుకుంటూ విద్యుత్ రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి దేశానికే దారి చూపే టార్చ్ బేరర్‌గా నిలిచింది మన తెలంగాణ అని కొనియాడారు. కరెంట్ కోతలు, పవర్ హాలిడేలు, కరెంట్ కోసం ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు 2014కు పూర్వం నిత్యకృత్యాలు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిరంతరాయంగా వెలుగులు పంచుతోంది. యావత్ భారతదేశంలో కరెంట్ కోతలు లేని ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సరఫరాలో ముందుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాక ముందు కరెంట్ కష్టాలు ఉండేవని, ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లు, పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఉచిత విద్యుత్ అందజేయడంతో మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్, విద్యుత్ ఎస్‌ఈ నీలావతి, విద్యుత్ శాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# యూనివర్సిటీ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి..

**- పీయూలో అధ్యాపనకుల నిరసన**



పీయూలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను, అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకులు (పుటా) సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం పీయూ వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. నాటి తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీలు ముందు వరుసలో నిలబడ్డాయని, ఉద్యమకారులను తీర్చిదిద్దిన అధ్యాపకుల బతుకులు మాత్రం భారంగా మిగిలిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 25 రోజులుగా 12 యూనివర్సిటీల్లో అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఏకైక డిమాండ్‌తో నిరసన తెలుపుతున్నారన్నారు. ఇందులో భాగంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో 80 అధ్యాపకులు బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుటా అధ్యక్షుడు డా.వంగరి భూమయ్య మాట్లాడుతూ ఇటీవల డిగ్రీ, ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే యూనివర్సిటీ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్ చేసే వరకు ఆందోళన విరమించని, రోజు శాంతియుత మార్గంలో నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటామన్నారు. అనంతరం అధ్యక్షుడు రవికుమార్, అర్జున్‌కుమార్, స్వాతి మాట్లాడారు. నిరసనలో అధ్యాపకులు పర్వతాలు, అర్జున్‌కుమార్, నరేశ్, సోమేశ్, చెన్నయ్య, విజయ్ భాస్కర్, జావేద్, వెంకటేశ్, రవికాంత్, సుదర్శన్, వేణు, సోమేశ్, సింగ్, రంగప్ప, గురుస్వామి, శ్రీలత, రాఘవేందర్, నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం గరుడ స్తంభం ధ్వజస్థంభం, ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త :** నియజకవర్గంలోని గద్వాల మండల పరిధిలోని ముల్కలపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం గరుడ స్థంభం, ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, ప్రతిష్ట ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరికి అన్ని విధాలుగా రైతులకు అభివృద్ధి చెందాలి. పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామ అభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడాలని, గ్రామంలో దేవాలయాలు ఉండడంవల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని వార్డులో పూజించడం ల్ల శాంతి నెలకొల్పి గ్రామంలో అందరు కలిసి మెలిసి ఉండాలని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు కావాలని ఆ దైవ అనుగ్రహంతో రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం, పాల్వాయి గ్రామ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ క్యాక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్, సాయిశ్యామ్‌రెడ్డి, నాగులు యాదవ్, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్..!

మొదటి పేజీ తరువాయి భాగం..

దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేందర్‌రాజు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జహీర్ అక్తర్, జిల్లా ఎస్సీ అధ్యక్షులు, సాయిబాబా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆవేజ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, టౌన్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, జూన్ 06 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 4 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5300 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## విద్యుత్ కోతలను అధిగమించి వ్యవసాయాన్ని సుభిక్షం చేసిన తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి భాగం...

సబ్ స్టేషన్‌లో 12 పూర్తి చేయడం జరిగిందని, మిగతావి 12 పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 28 లక్షల విద్యుత్ మోటార్లు ఉన్నాయన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బందితో మంత్రి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ నాగేంద్రకుమార్, డీఈ నరేంద్రకుమార్, ఏఈలు , ఏడీఈలు , ప్రజాప్రతినిధులు, అధికారులు , విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సీత్యానాయక్, వార్డుసభ్యులు, పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈఓ సీత్యానాయక్ ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని అన్నారు. జీవ వైవిధ్యంతో కూడిన ఆకుపచ్చని తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుదామన్నారు. ముందు భవిషత్తు తరాల వానిరి గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడానికి పాటుపడుదామన్నారు.

## విద్యుత్ విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

వెల్డింగ్ వ్యాపారులకు, సెలూన్ వ్యాపారులకు, డ్రై క్లీనర్ దుకాన్లకు, ప్లంబింగ్ ఎలక్ట్రిషియన్స్‌కు, వడ్రంగులకు, ఎందరో చేతి వృత్తులకు చేతినిండా పని ఉంటుందని అది మన రాష్ట్ర విద్యుత్ విజయంతో సాధ్యమైందని తెలిపారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, ఈగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారు. శాపనార్థాలు పెట్టారు. కానీ వారి అంచనాలను తలకిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించింది. నేడు అన్నిరంగాలకు నిరంతరాయంగా 24 గంటల పాటు, వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రంరా తెలంగాణ కీర్తి దేశం నలుమూలలా వ్యాపించింది అన్నారు. చిమ్మచీకట్లు అలుముకున్న తెలంగాణ రాష్ట్రానికి, వెలుగు జివ్వులు అందడం సంతోషకరమని, బంగారు తెలంగాణ రూపుదిద్దుకుంటుంది అనడానికి ఇదొక నిదర్శనం అని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి మరెన్నో విజయాలు ఇలాగే అందరికి అందేలా విద్యుత్ విజయంతో లబ్ది పొందిన ప్రతి ఒక్కరు కెసిఆర్‌ను మరోసారి దీవించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి విజయ్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, శ్రీను, మహేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, నాగులు యాదవ్, భగీరథ, వంశీ, కురుమన్న, రిజ్వాన్, విద్యుత్‌శాఖ జిల్లా అధికారి భాస్కర్, విద్యుత్‌శాఖ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన మాజీ సర్పంచ్ రాఘవెందర్‌రెడ్డి

**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో సోమవారం మాజీ సర్పంచ్ యం.రాఘవేంధర్‌రెడ్డి క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యం.రాఘవేంధర్‌రెడ్డి ప్రసంగిస్తూ దేహధారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం రాఘవేంధర్‌రెడ్డి కాసేపు బ్యాటింగ్ చేసి అందరిని అలంరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గొల్ల కృష్ణయ్య, నాయకులు సలాం, చంద్రయ్య, రసూల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి నగదు బహుమతి అందజేత

**దేవరకద్ర, జూన్ 05 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో సోమవారం పదవ తరగతి పరిక్ష పలితాలలో గురుకుల పాఠశాలలో చదివి 10జిపిఏ సాదించిన శేరినాగిరెడ్డి కూతురు స్ఫూర్తికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల శ్రీకాంత్‌రెడ్డి రూ.5వేల నగదును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, గ్రామ పెద్దలు జంగం సుగయ్య, గాలెన్న, రాంరెడ్డి, వరుణ్‌రెడ్డి, అనంతరాజు, సంజీవరెడ్డి, కోట్ల వెంకటొరెడ్డి, కావలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించే కుట్రలను విరమించుకోవాలి

**-కొలతలతో సంబంధం లేకుండా కూలీ రూ.600 చెల్లించాలి**
**-రెండుసార్లు ఫోటో అప్‌లోడ్ చేసే ఎన్ఎంఎంఎస్‌ను రద్దు చేయాలి**
**-వారం వారం వేతనాలు ఇవ్వాలి**
**-పని చూపని జాబ్ కార్డుదారులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి**
**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**వనపర్తి టౌన్,జూన్5, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్న కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కొత్త గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ, కొత్త గ్రామ పంచాయతీల సీనియర్ మేట్ల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడారు. కేంద్రంలో రెండవసారి ఎన్‌డీఏ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న పనులను నిధులను 21.6 శాతానికి తగ్గించిందని, దీని వలన దేశవ్యాప్తంగా




కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

జాబ్ కార్డులు కలిగిన వారిలో 55 శాతం కూలీల కంటే తక్కువ మందికే పనులు కల్పిస్తుందని, ఇదే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని వారు అసహనం వ్యక్తం చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.600 చెల్లించాలని,రెండు సార్లు ఫోటో అప్‌లోడ్ చేసే ఎన్ఎంఎంఎస్‌ను రద్దు చేయాలని, వారం వారం వేతనాలు ఇవ్వాలని, పని చూపని జాబ్‌కార్డుదారులకు చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని పట్టణ పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తేవాలని, 200 రోజులు పని దినాలు కూడా కల్పించాలని, చిన్న సన్నకారు రైతులు,ఎస్సీ,ఎస్టీ రైతులభూముల అభివృద్ధికి పనులు చేపట్టాలని, ప్రమాద భీమా కింద కూలీలకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని ప్రమాదంలో కూలీలు చనిపోతే 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుఅజయ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, చిరంజీవి, మాసన్న , వనజ ,లక్ష్మి, కొత్త గ్రామ పంచాయతీ సీనియర్ మేట్ల యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

# తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం మహిళా కమిటీ కృషి చేయాలి

◆ సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేయాలి, పార్టీ మీకు అండగా ఉంటుంది
◆ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్



కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జూన్5,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం మహిళా కమిటీ కృషి చేయాలని, గత కమిటీ ఎన్నో పోరాటాలు చేసి విజయవంతం అయిందని, దానిని స్ఫూర్తిగా తీసుకుని సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేయాలని , పార్టీ మీకు అండగా ఉంటుందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం రాష్ట్ర తెలుగు మహిళా కమిటీ మొదటి సమావేశం అధ్యక్షురాలు షకీలరెడ్డి అధ్యక్షతన ఎన్‌టీఆర్ ట్రస్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద కాసాని జ్ఞానేశ్వర్ ను సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిరు. తనకు రెండవసారి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

■మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**వనపర్తి టౌన్ ,జూన్5,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పవిత్ర హజ్ యాత్రికులను తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు , మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లీం పెద్దలను తెలుగుదేశం పార్టీ నాయకులు దస్తగిరి గృహంలో సన్మానించారు. హజ్ యాత్రకు వెళ్తున్న సయ్యద్ అక్తర్, మునీర్ అహ్మద్, మొయినుద్దీన్, మాటిన్ ఖలీల్, జానిమియా, హుస్సేన్, మునవర్ తదితరులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో భక్తిశ్రద్ధలతో ఉండి మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించడం వారి ఔదార్యానికి నిదర్శనం అని అన్నారు.వారి యాత్ర క్షేమంగా జరగాలని కోరుకుంటు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బి.రాములు, వనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ నాయుడు, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీగౌస్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఏర్పుల రవి యాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మహమ్మద్ దస్తగిరి, వనపర్తి పట్టణ మైనార్టీ నాయకులు మహ్మద్ వసీద్, వనపర్తి పట్టణ తెలుగు యువత నాయకులు యం.బాలు నాయుడు, టీడీపీ నాయకులు ఆవుల శ్రీనివాసులు యాదవ్, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు లక్ష్మన్న, టీడీపీ ప్రచార కార్యదర్శి మహ్మద్ ఖాదర్, నందమూరి బాలకృష్ణ అభిమానులు హోటల్ బలరాం, బాలరాజు, వనపర్తి పట్టణ టీఎన్‌టీయుసీ ఆటో యూనియన్ నాయకులు కొత్త గొల్ల శంకర్ యాదవ్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రికులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

# తెలంగాణ భాష, యాస, సంస్కృతిని కాపాడుకోవాలి




ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

**కల్వకుర్తి, జూన్ 05 ప్రభాతవార్త:** నేటి తరం యువత తెలంగాణ భాష, యాస, సంస్కృతిని కాపాడుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ పిలుపుతో కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు తెలంగాణ భాష, యాస, సంస్కృతి అనే అంశాలపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఆంధ్ర పాలనలో అణిచివేతకు గురైన తల్లిపాల లాంటి స్వచ్ఛమైన తెలంగాణ భాషను స్వరాష్ట్రంలో ఏ విధంగా రక్షించబడుతుందో విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో చక్కగా వివరించారు. ప్రపంచంలో పూలను పూజించే బతుకమ్మ, బోనాల సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, సదానందంగౌడ్, మల్లేష్; పరుశరాం, గిరిబాబు, రాజేష్, విద్యార్థులు దీప్తి, తులసీ, అక్షిత, రేష్మ తదితరులు ఉన్నారు.

# బీరప్ప ఉత్సవాలలో మాజీ మంత్రి



బీరప్ప ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**ఖిల్లాఘణపురం,జూన్5,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బీరప్ప పండుగను గత మూడు రోజులుగా యాదవులు జరుపుకుంటున్నారు. సోమవారం మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కుర్వ గేరిలో ఉన్న బీరప్ప స్వామి దేవాలయానికి వచ్చి యాదవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యాదవులతో మాట్లాడుతూ...గతంలో మీ కమ్యూనికేషన్ హాల్‌కు మూడు లక్షల రూపాయలు ఇచ్చామని, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే 10 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కురువ బాలయ్య,కురువ మాసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు వాస నాగేశ్వర్, అనిల్ కుమార్ యాదవ్, చిట్యాల లింగస్వామి, యాదయ్య, జిల్లా ఎన్ఎస్‌యుఐఅధ్యక్షుడు రోహిత్,జిల్లెల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,దిలీప్ కుమార్ యాదవ్ ,దేవన్న యాదవ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

**అమరచింత,జూన్5,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు అదే విధంగా 9 నెలల ఏరియల్ పెండింగ్‌లో ఉన్నాయని, 17 మంది కార్మికుల పీఎఫ్ డబ్బులు, కార్మికులఅకౌంట్లో జమ చేయకుండా మున్సిపల్ అకౌంట్లో ఉండిపోయాయని, వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తు సీఐటీయు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వరనయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి సిబ్బంది కృష్ణయ్యకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ... కొన్ని నెలల నుండి కార్మికులు వారి సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వైస్ చైర్మన్‌లకు విన్నవించినా ఈ సమస్యలను పరిష్కరించడం లేదు కాబట్టి , మా సమస్యలను పరిష్కరించకపోతే వెంటనే తక్షణమే సమ్మెలోకి వెళ్తామని అన్నారు.సామరస్యంగా కార్మికుల సమస్యలను పరిష్కరించని ఎడల బుధవారంనుండి సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు బీడీ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న, యూనియన్ అధ్యక్షులు పేమ్రకుమార్,కార్యదర్శి ప్రభాకర్,నాయకులుకాకిశ్రీను, నాగరాజు, సునీల్, శ్రీను, రాజశేఖర్, తిప్పన్న, మహేందర్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వెల్దండ, జూన్ 05 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గేటు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేత పెట్రోల్‌బంక్‌ను సోమవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న కల్వకుర్తి రోజు రోజు అభివృద్ధి రంగంలో దూసుకొని పోతుందన్నారు. ప్రయాణీకులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించాలన్నారు.పెట్రోల్ బంక్‌లునెలకొల్పడంతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు.కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, పెట్రోల్ బంక్ నిర్వాహకులు లక్ష్మ ణాచారి శ్వేత, కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ఖిల్లాఘణపురం,జూన్5,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పత్రికా విలేకర్ల సమావేశం జిల్లా ఓబీసీ మోర్చా ఆశన్న నివాసంలో ఏర్పాటు ఏచయడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రధానంగా రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని, రైతుల వరి కొనుగోలు వడ్ల డబ్బులు త్వరగా రైతుల ఖాతాలో వేసేలా చూడాలని వారు కోరారు. బీసీ చేతివృత్తి దారులకులక్షరూపాయలు వెంటనే అందేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు గోపి నాయక్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆశన్న,మండల ప్రధానకార్యదర్శి శివశంకర్,మండల ఉపాధ్యక్షుడు సత్యం,మండల కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి

## 2023-24 కొత్త విద్యా సంవత్సరానికి ముందే
# పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందించాలి

**వనపర్తి విద్యా విభాగం,జూన్5,ప్రభాతవార్త:** ఈ ఏడాది కొత్త విద్యా సంవత్సరానికి ముందే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశించినట్లు వనపర్తి జిల్లా విద్యాధికారి అన్ని మండల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకఉ జిల్లా కేంద్రంలోని గాయత్రి బీఈడీ కళాశాలలో పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ఈనెల 7వ తేదీన ఉదయం కొత్తకోట, మదనాపురం, మధ్యాహ్నం అమరచింత, ఆత్మకూరు, 8వ తేదీన ఉదయం పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, మధ్యాహ్నం పెద్దమందడి, ఘణపురం, 9వ తేదీన ఉదయం వనపర్తి, రేవల్లి, గోపాల్‌పేట, మధ్యాహ్నం పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల విద్యాధికారులకు పాఠనయ పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని, పంపిణీ చేసిన సంబంధిత అధికారులు, పంపిణీ ఖర్చులను ,స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోబడును అని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తెలియజేశారు.

# మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్యకు ఘన సన్మానం



**వెల్దండ, జూన్ 05 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన క్యాసరపు వెంకటయ్య నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్యకార సంఘం డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా మత్స్య కార్మికులకు అందుబాటులో ఉండి సొసైటీ ద్వారా జిల్లాకు,మండలానికి రావాల్సిన సదుపాయాలు, వసతులు కల్పించడంలో కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, నూకం వెంకటయ్య,మండల సంఘంఅధ్యక్షులు మల్లేష్, ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజు,బాలరాజు,దేవేందర్, బాలకృష్ణ, శ్రీశైలం, డీలర్ జంగయ్య, బాలకృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

# 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే



మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

**అలంపూర్,జూన్ 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రగతి వేడుకల్లో అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం, ఢిల్లీ అధికార ప్రతినిధి మందజగన్నాథం, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. పవర్‌లో తెలంగాణ టాప్, ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే. చిమ్మ చీకటిని చీలుస్తూ నిరంతరం తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్, క్రాఫ్ హాలీడే, పవర్ హాలిడేలకు చెక్‌పెట్టి, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి ఉత్సవాల సందర్భంగా అలంపూర్ చౌరస్తాలోని ఎజిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యుత్ సంస్థలు అనేక మార్పులు తీసుకొచ్చి దేశంలోనే తెలంగాణ విద్యుత్ సంస్థలు మొది స్థానంలో నిలిచేలా చేశారు. దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటలు ఉచితవిద్యుత్ ఇస్తున్నముఖ్యమంత్రి కెసిఆర్, క్రాఫ్ హాలిడే, కర్మాగారాలకు పవర్ హాలిడే లేకుంటే చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శరత్

**వీపనగండ్ల,జూన్5,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఉచిత శిక్షణ అత్యుత్తమ బోధనఅనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు శరత్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కోసమే బడిబాట అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని,పాఠ్య పుస్తకాలుఉచితంగా అందజేస్తా మని ప్రధానోపాధ్యాయుడు శరత్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ వెంకటేష్, అంగన్వాడీ టీచర్‌సువర్ణ,రాజశేఖర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏం అభివృద్ధి సాధించారని జిల్లాకు వస్తున్నారు సీఎం

**-బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్**

**కల్వకుర్తి, జూన్ 05 ప్రభాతవార్త:** నూతన భవనాలను చూపించి రానున్న ఎన్నికల్లో ఓట్లు దండుకొని మరోసారి ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడానికి సీఎం కేసీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లాకు వస్తున్నారని బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ దుయ్యబట్టారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన మెనిఫెస్టోలో ఏవైతే నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మాత్రం నేరవేర్చకుండా మళ్లీ ఎన్నికల ముందు కొత్త కొత్త భవనాలను నిర్మించి రైతు వేధికలను చూయించి రైతు రుణమాఫీ చేయకుండా,ఎస్సీలకు మూడు ఎకరాల భూమి అందించకుండా, డబుల్ బెడ్‌రూం ఇండ్లుమంజూరు చేయకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ప్రతి అంశంలో మోసపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలను మభ్య పెట్టిన ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాను ఏ విధంగా అభివృద్ధి పర్చకుండా కేవలం ఎన్నికల స్టంట్ కోసమే జిల్లాకు సీఎం కేసీఆర్ విచ్చేస్తున్నారని, మరోసారి మోసపూరిత హామీలు గుప్పించేందుకే వస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలు చేయాలి కానీ స్వార్ధ రాజకీయాలకు స్వస్తి పలుకాలని ఆయనహితవు పలికారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ముశ్రీనివాస్‌యాదవ్, అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చందు, మండల అధ్యక్షులు చందు, మండల అధ్యక్షులు రమేష్, రాజు, మహేష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి తగిలి అరుణ్‌కుమార్**

**లింగాల,జూన్ 05 ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి తగిలి అరుణ్‌కుమార్ అన్నారు.సోమవారం లింగాల మండలంలోని ధారారం గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా మారేడి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా మూడావత్ రాంబాబు, కోశాధికారిగా వస్త్రాల రవి, ఉపాధ్యక్షులు సురేందర్, శ్రీశైలంతోపాటు 25 మంది కార్యవర్గ సభ్యులకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ కొందరివాడుకాదని, ఆయనఅందరివాడని ఆయన సిద్ధాంతాలను, ఆశయ సాధనలోయువత ముందుండాలని,అంబేద్కర్ అంతిమ లక్ష్యమైన రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు.

# తపాల కార్యాలయాల్లో ఆధార్ నమోదు



సబ్ పోస్ట్ మాస్టర్ శివరాజ్ శివరాత్రి

**కల్వకుర్తి, జూన్ 05 ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ తపాల కార్యాలయాల్లో ఆధార్ నమోదుకు అవకాశం ఏర్పాటు చేసిందని కల్వకుర్తి సబ్ పోస్ట్ మాస్టర్ శివరాజ్ శివరాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి తపాల కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించారని, ఈ కేంద్రంలో ఆధార్ సవరణులు, అడ్రస్, మార్పు పుట్టిన తేదీల్లో తేడాలు ఉన్నట్లో సరైన ఆధారాలు సమర్పించిన యెడల సరిచేసుకొనుట, ఆధార్ కార్డు లేని వారికి కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుట, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబరు లింక్ చేయుట జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఔదార్యాన్ని చాటుకున్న పోలీసుకు హాట్సాఫ్

**అలంపూర్,జూన్ 05 ప్రభాతవార్త:** అలంపూర్ తాలూకా మానవపాడు మండలం పల్లెపాడు గ్రామ శివారులోని కృష్ణానదిలో ఈతకువెళ్లి నలుగురు చిన్నారులు మృతి చెందారు. నదిలో నుంచి చిన్నారుల మృతదేహాలను తన భుజ స్కందాలపై మోసుకుంటూ వాహనం దగ్గరికి తీసుకువెళ్లిన కోదండపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పాలాక్షిరెడ్డి అనే పోలీస్‌కు అక్కడ ప్రజలు హాట్సాఫ్ తెలియజేశారు.





ధారారం గ్రామంలో ఆల్ ఇండియా నూతన కమిటీ

## కాలుష్యాన్ని నివారిద్దాం..!

### - డా.బీఆర్ఆర్ కళాశాలలో పర్యావరణ దినోత్సవం



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కళాశాల అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్5,ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని డా.బీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఏటా 400మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వేస్ట్ తయారవుతుందని తెలిపారు. దీన్ని అధిగమించాలంటేప్రత్యామ్నాయంగా బట్ట, వెదురు, కాగితంతో చేసిన బ్యాగులు ఉపయోగించాలన్నారు. గార్డెన్ సమన్వయకర్త డా.బి.సదాశివయ్య మాట్లాడుతూ ప్రతి రోజు మన దిన చర్యలో భాగంగా ఏదైనా పర్యావరణహిత కార్యక్రమం చేయాలన్నారు. అనంతరం గార్డెన్‌లో మొక్క నాటి నీళ్లు పోశారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బట్ట బ్యాగులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, చైతన్యచౌహాన్, సొసైటీ సభ్యులు బాలామణి, మనసేవా సమితి ప్రధాన కార్యదర్శి రఘు, రామకృష్ణ, గోనెల రాధాకృష్ణ, పరిశోధక విద్యార్థులు రమాదేవి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వీరాంజనేయులు, రాహుల్ పాల్గొన్నారు.

## ఎస్వీఆర్ లాడ్జ్, ఈవెంట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి,జూన్ 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ దేవాలయం సమీపంలో హరిత హోటల్ దగ్గర ఎస్వీఆర్ లాడ్జ్ ఈవెంట్ హాల్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లాడ్జి యజమాని ఎమ్మెల్యేను, ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, ఛైర్మన్ పూజా కార్యక్రమంలో పాల్గొని లాడ్జ్‌ను సౌకర్యాలను పరిశీలించారు. ఎమ్మెల్యే, ఛైర్మన్‌లను లాడ్జ్ యజమాని శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్, దేవేందర్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

### - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ శ్రేణులు



కలెక్టరేట్ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్5, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వీరన్నపేట, చిన్నదర్పల్లిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల కుక్కల వల్ల చాలా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా చిన్న పిల్లలకు ఎక్కువగ ప్రమాదం పొంచిఉందని కుక్కలను పట్టణం నుంచి తరలించాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి కౌన్సిలర్ చిన్న వీరయ్య, టౌన్ అధ్యక్షుడునారాయణయాదవ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మవేణి కాటంఅశోక్, ఎస్టీ మోర్చాఅధ్యక్షుడు శ్రీశైలం, మహిళా మోర్చా అధ్యక్షురాలుబాలేశ్వరి, పట్టణ వైస్‌ప్రెసిడెంట్‌రాణి రవిశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల గోస పట్టని ప్రభుత్వం

### ● బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి సంతోష్‌రెడ్డి



**చిన్నచింతకుంట, జూన్ 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులు గోసపడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం విద్యుత్ దినోత్సవాన్ని జరుపుకోవడం సిగ్గుచేటని బహుజన సమాజ్‌వాది పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి సంతోష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాటాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిజె న్ ఉద్యోగులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తుంటే ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించి విధుల నుంచి తొలగించడం వాస్తవం కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఆర్టిజెన్ ఉద్యోగులకు ఎప్పుడు ఉద్యోగం రెగ్యులరైజ్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. 100 యూనిట్ల వరకు నిరుపేద కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తానన్న హామీ ప్రభుత్వం ఎందుకు విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లు కట్ట లేదన్న నెపంతో పేద కుటుంబాలపై విజిలెన్స్ దాడులుచేసి వేధిస్తున్నది వాస్తవం కాదా, విద్యుత్ బిల్లులు పెంచి నిరుపేదలపై భారం పెంచారని ఆయన ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తీర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట విద్యుత్ దినోత్సవం జరుపుకోవడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చిన్న పరిశ్రమలకు విద్యుత్ కేటగిరీల పేరిట వారి శ్రమను విద్యుత్ బిల్లులతో దోపిడి చేస్తూ మరోపక్క చిన్న పరిశ్రమలకు ప్రోత్సహిస్తున్నామని చెప్పడం ప్రభుత్వం వారినిమోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు మహేందర్ యాదవ్, సత్యనారాయణసాగర్‌లు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మద్దూరు, జూన్ 05 ప్రభాతవార్త:** మండలంలోని దమ్‌గన్‌పూర్ గ్రామంలో కొత్తగా నిర్మించిన ఉపవిద్యుత్ స్టేషన్ (33/11 కెవి)ని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి ఐదునుంచి ఆరు గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం జరిగింది. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు రైతులకు 8 గంటల కరెంటు ఉండేది. అది లో ఓల్టేజి సమస్యతో రైతులు ఎంతగానో ఇబ్బంది పడేవారు కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన కరెంటు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యుశాఖ అధికారులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ

### ● జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 05 ప్రభాతవార్త :** జిల్లాలో పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11న ఆదివారం ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్ వన్ పరీక్షలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 2132 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తామని అన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించడం జరిగిందని అందులో సెంటర్ల వారిగా వారు రూట్ ఆఫీసర్స్, పరీక్షల సంబంధిత సిబ్బంది, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల ఆధార్ చేక్ చేయడం సెంటర్లలో కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన చూసుకుంటారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటారని ఆయన సూచించారు. పరీక్ష నిర్వహణకు రెండు రోజుల ముందు పరీక్ష కేంద్రాలలో తనిఖీ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరిని అనుమతించవద్దని సిబ్బంది సైతం నిబంధనల మేరకు వారి వద్ద ఉన్న వస్తువులను ప్రత్యేక గదిలో ఉంచాలని తెలిపారు. ప్రత్యేక కేంద్రాలలో తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వైద్య సిబ్బందిని నియమించి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల విషయ సూచిక ప్లెక్సీలు, పట్టణంలో కళాశాలల వివరాల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. సమీక్ష సమావేశానికి హాజరు కాని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్ జగదీష్, డిటిఓ యాదగిరి, ఆర్టీఓ వీరస్వామి, ఆయా కళాశాలల పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో మారనున్న జిల్లా రూపురేఖలు

### - నేటి సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త:** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రూపు రేఖలను మారుస్తామని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతి గుంటకు సాగునీటిని అందించి రైతన్నల అభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగిస్తామని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతంలో ప్రజలు కరువు, కాటకాలతో అల్లాడుతూ వలసలు వెళ్లి అగమ్య గోచరమైన జీవనం గడిపేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పాలమూరు పచ్చబడిందని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో మెలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఫలాలను ఈ ప్రాంతానికి అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే సభకు హాజరవుతున్నారనిఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు జిల్లాలో కేఎల్ఐ కాల్వలను పూర్తి చేసి 2 పంటలకు సాగునీటిని అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. గత పాలకుల పాలనలో కనీసం పశుగ్రాసం కూడా లేకుండా మూగ జీవాలు అల్లాడుతుండేవని, కేసీఆర్ ప్రభుత్వంలో సాగునీరు అందించడం వలన పశుగ్రాసం సమృద్ధిగా ఉండటంతో పాటు రైతన్నలు, ప్రజలు సుఖ సంతోషాలతో మెలుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాలకు 14 స్థానాల్లో గెలిచి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని, బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు వదులుకోలేరని ఆయన జోస్యం చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, లక్షల ఎకరాలకు సాగునీటిని అందించి వ్యవసాయ రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడం, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు, వ్యవసాయ కంపెనీల ఏర్పాటుకు ముఖ్యమంత్రితో చర్చించి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘోషిస్తున్న తెలంగాణ ఆత్మగౌరవం..

### -పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం : అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ



మాట్లాడుతున్న అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ

**అచ్చంపేట, జూన్ 05 ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాలు ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణలో లక్ష్యాలు నేరవేరకపోగా మా హక్కులు మాకు కల్పించాలని ప్రశ్నించడమే నేరమన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, పోలీస్ రాజ్యాం గా మారిందని అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ అన్నారు. బంగారు తెలంగాణ సాధిస్తామని ప్రగల్భాలు పలకడమే తప్ప రాష్ట్రాన్ని అప్పుల కూబిలో కూర్చేసి కల్వకుంట్ల కుటుంబం కాసుల కక్కుర్తితో పాలన కొనసాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన నిధులతో గ్రామాలను అభివృద్ధి పరిచి మేమే అభివృద్ధి పరిచామంటూ గొప్పలు చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారే తప్ప పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఎన్టీపీసీ విద్యుత్ కార్మగారం కోసం కేంద్రం నిధులు ఇస్తే ఖర్చులు చేయకుండా తెలంగాణలో రెప్పపాటు కరెంట్ కూడా పోదని, ఎన్నికల ముందు సోది చెప్పిన కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే మిగిలాయని, గంటల తరబడి కరెంట్ కోతలు విధిస్తూ రైతులు, ప్రజలపై బిల్లుల మోత మోగిస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, ప్రజలు భయబ్రాంతులకు గురై జీవనం కొనసాగిస్తున్న దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా, మండల అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శులు సైదులు, జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, నాయకులు నవీన్‌రెడ్డి, అంజి, గిరిసాగర్ తదితరులు ఉన్నారు.

## సీఎం కెసిఆర్ బహిరంగ సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**మల్దకల్, జూన్ 05 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని వేద పాఠశాలలో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈనెల 12వతేదీన కెసిఆర్ గద్వాల పర్యటన సందర్భంగా గద్వాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3 గం.లకు గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ రోడ్ దగ్గర జరిగే భారీ బహిరంగ సభను 20 వేల మందిని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ప్రజలు, రైతులు మహిళలు, గ్రామాలు, వార్డుల నుండి పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సీఎం సభ వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, బిఆర్ఎస్ నాయకులు సత్యరెడ్డి, సీతారాంరెడ్డి, శేషంపల్లి నర్సింహులు, రామచంద్రారెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రధర్‌రెడ్డి, తూమ్‌కృష్ణారెడ్డి, అజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్, నరసింహారెడ్డి, నారాయణ, ఆంజనేయులు, నరెందర్, మధునాయకి, తిమ్మరాజు, పరశురాముడు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్, ఆటో ఢీకొని యువకుడు దుర్మరణం




ఆటో, బైక్ ఢీ కొట్టడంతో రైతు అంటించిన వ్యర్థాలలో సజీవ దహనమైన మహేష్ గౌడ్

**చిన్నంబావి, జూన్5, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ (25) విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్టు కింద స్పాట్ బిల్లర్‌గా పని చేస్తున్నాడు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో కరెంటు బిల్లులు కొట్టి కొల్లాపూర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు హాజరయ్యేందుకువస్తు మార్గంమధ్యలో మండల కేంద్రం సమీపంలోని కేడీఆర్ పాఠశాల వద్ద ఆటో ఢీ కొట్టడంతో అదే సమయంలో రోడ్డు పక్కన రైతు పొలంలోని వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ఆ మంటల్లో ఎగిరి పడడంతో మంటల్లో కాలి సజీవ దహనం అయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తామని ఎస్ఐ వస్త్రం నాయక్‌అన్నారు. యువకుడి అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికొచ్చిన కొడుకు అగ్నికి ఆహుతి అవడంతో గ్రామంలో తల్లిదండ్రులు, చుట్టు పక్కల ప్రజల రోదనలు మిన్నంటాయి.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జూన్5, ప్రభాతవార్త:** ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వనపర్తి తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలోని ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవీఎం గోదాము వద్ద భద్రత కట్టు దిట్టంగా కొనసాగించాలని ఆయన సూచించారు. జిల్లా అదనపుకలెక్టర్ (రెవెన్యూ)వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, కలెక్టరేట్‌ఏవో రాజేందర్‌గౌడ్, ఎలక్షన్ సూపరింటెండెంట్‌రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వేరు చేయాలి

### - మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, జూన్5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వనపర్తి మున్సిపల్ పరిధిలోని స్థానిక 3వ వార్డు జంగిడిపురం కాలనీలోని మహిళలందరికీ స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెత్తరహిత కాలనీగా తీర్చిదిద్దుకుంటామని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రమాణం చేయించారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంతో పాటు ఇంట్లోనే కంపోస్టు ఎరువును తయారు చేయు విధానంపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. దీని ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ.. వనపర్తి పట్టణ ప్రజలు జంగిడిపురం కాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క మహిళ ఇంట్లోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువులు తయారు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఇంటి చుట్టుపక్కల చెత్త వేయకుండా మున్సిపల్ వాహనానికి చెత్త అందించాలని కోరారు. మున్సిపాలిటీ నుండి చెత్త సేకరణ చేసే వారు డబ్బులు వసూలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఉమా, రూప, కాలనీ మహిళలు ప్రేమలత, లక్ష్మి, మాధవి, రాజ్యలక్ష్మి, మణెమ్మ, శాంత, కీర్తన, పావని, అనసూయ, యాదమ్మ, రమ, అనురాధ, మధులత, నాగశ్రీ, శ్రీవాణి , జీవిత, కాలనీ అధ్యక్షుడు కురుమయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మహబూబ్‌నగర్ ప్రతినిధి/నవాబుపేట, జూన్5, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ జి రవి నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం ఫతేపూర్ మైసమ్మ దేవాలయం వద్ద జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అంతేగాక ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా దేవాలయం చుట్టు పక్కల ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని, అయినప్పటికీ ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతున్న దృష్ట్యా ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. ఫతేపూర్ మైసమ్మ దేవాలయానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్‌ను ఎక్కువగా వినియోగించకుండా అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణకు హరిత హారం పేరిట మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ తమవంతుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఏఎస్పీ రాములు, డీఎఫ్‌వో సత్యనారాయణ, రెడ్‌కో జిల్లా మేనేజర్ సత్యనారాయణ మూర్తి, జిల్లా పశుసంవర్ధక అధికారి మధుసూదన్‌గౌడ్, డీపీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో యాదయ్య, డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, సీపీవో దశరథం, ఎఫ్ఆర్‌వో చంద్రయ్య, ఫతేపూర్ ఆలయ ఛైర్మన్ కృష్ణయ్య, తాసిల్దార్ రాజేందర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త:** పర్యావరణ సమతుల్యత మానవమనుగడకు జీవం పోస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష బాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి మనకు దేవుడు ఇచ్చిన వరమని, ప్రకృతిని కాపాడుకుంటేనే జీవ పరిణామం అభివృద్ధి చెదుతుందని, మానవ మనుగడ పురోగతిని సాధిస్తుందని, దీని కోసం పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా స్వీకరించి చెట్లను కాపాడాల్సిన అవశ్యకత ఉందన్నారు. పెరిగిన జనాభా కానీ పెరిగిన మన అవసరాలు ఉండటం కారణం చేత చాలాప్రదేశాల్లో ప్లాస్టిక్‌వాడకం ప్రమాదకరస్థాయిలో పెరిగిపోయిందన్నారు. విరివిగా చెట్లను పెంచదంద్వారా వాయు కాలుష్యాలు నివారించడంతో పాటు సకాలంలో వర్షాలు కురువడం, పంటలు పండే అవకాశం ఉందన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జీ బి.సబిత, జూనియర్ సివిల్ జడ్జీ. మౌనిక, మొబైల్ మెజిస్ట్రేట్ ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి విరివిగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## నిరంతర వెలుగులో తెలంగాణ

**అచ్చంపేట, జూన్05 ప్రభాతవార్త:** రాత్రివేళల్లో కరెంట్ మోటార్లు పెట్టడానికి వెళ్లి పాము కాటుకు, విద్యుదాఘాతాలతో ప్రమాదాల పాలైన రైతులు తెలంగాణ సిద్ధించిన తర్వాత రైతన్నలకు, పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాను అందించి రాష్ట్రాన్ని నిరంతరం వెలుగులో నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ సంస్థల వెలుగు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని విధంగా వ్యవసాయ క్షేత్రానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగాచేపట్టిన కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు నిర్మాణం జరుగుతుందని, భవిష్యత్తులో అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి ప్రగతిలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆస్తులు ఉన్న వారి కన్నా ఆరోగ్యంగా ఉన్న వారే సంపన్నులు

**వనపర్తి వైద్య విభాగం, జూన్5, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఆస్తులు ఎన్ని ఉన్నా ఆరోగ్యంగా ఉన్న వారే అధిక సంపన్నులని ప్రముఖ వైద్యుడు డాక్టర్ మురళీధర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి ఆవరణంలో గల జనరిక్ గార్డెన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్‌క్రాస్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం కావాలంటే పర్యావరణాన్ని పరిరక్షించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు పరిసరాలను పచ్చని మొక్కలతో నింపాలని అన్నారు. ప్రతి మనిషి జీవితానికి మొక్కలే జీవనాధారం అని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ కాజా కుతుబుద్దీన్, పాలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, ఫజల్, వసీం, ఎండిపాషా, రమావత్ లలిత పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**వనపర్తి క్రైమ్, జూన్5, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూబాధితులకు ఖచ్చితంగాన్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తు, శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలపట్ల కఠినంగా వ్యవహరించాలనిఎస్పీ అధికారులను ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం15 ఫిర్యాదులురాగా అందులో భార్యభర్తల గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు 07, పరస్పర గొడవలకు సంబంధించినవి02, భూ సమస్యలకు సంబంధించినవి 06 అందాయని తెలిపారు.

## ఆశ వర్కర్లకు పరీక్ష నిర్వహించడం పొమ్మనలేక పొగపెట్టడం లాంటిది

**వనపర్తి వైద్య విభాగం, జూన్5, ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు పరీక్షలు పెట్టి పాస్ అయిన వారిని విధుల్లోకి తీసుకుని మిగతా వారిని తొలగించాలనుకునే ఆలోచన పొమ్మనలేక పొగపెట్టడం లాంటిదని సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సోమవారం సీఐటీయు అనుబంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ నగర్, పీర్లగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ లతో పాటు పీపీ యూనిట్‌లో పని చేస్తున్న ఆశా వర్కర్లు ధర్నా చేసి మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ... ఆశా వర్కర్లను 2006లో ఎలాంటి పరీక్షలు లేకుండా విధుల్లోకి తీసుకుని,18 సం.లు పని చేయించుకున్న తరువాత ఇప్పుడు పరీక్షలు పెట్టాలనుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, బాలకృష్ణమ్మ, పార్వతమ్మ, భాగ్యమ్మ, నారాయణమ్మ, చిట్టెమ్మ, శ్యామల, వినీల, జయమ్మ, కవిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది

**అమరచింత, జూన్5, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమ వారం అమరచింత మండలం ధర్మపురం గేట్ దగ్గర నూతనంగా నిర్మించనున్న 10వేల మెట్రిక్ టన్నుల సామార్థ్యం గల గోదాం నిర్మాణానికి మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మన్ సాయిచందు లు కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఈ ప్రాంత పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రస్తుతం పరిస్థితిని పోల్చుకుంటే చాలా వ్యత్యాసం ఉందని వారు గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ పట్టుపట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నారని ఈ రాష్ట్రాన్ని ఇక్కడి ప్రజలను అన్ని విధాల అభివృద్ధి చేయడం ఆయనకు ప్రత్యేక లక్ష్యం ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఎంపీపీ చుక్క మాలతి, జడ్పీటీసీ మార్క సరోజ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎ రాజు, టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, నరసింహులు గౌడ్, నాయకులు తోకలి రమేష్, రఫీ, చిన్న బాల్ రాజు, కమలాకర్ గౌడ్, మహిపాల్ , మోహన్ రెడ్డి, కురుమన్న, నరసింహులు గౌడ్, కృష్ణారెడ్డి, డీసీ రాజశేఖర్ , జిల్లా అధికారులు, తహసీల్దార్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.